క్లుప్తంగా

సింగరేణి పాఠశాలల్లో నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఏరియా జీఎం శ్రీనివాస్

మందమర్రిరూరల్: సింగరేణి పాఠశాలల్లో నాణ్యమైన విద్య సాధ్యమని మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏరియాలోని సింగరేణి హైస్కూల్ 48వ వార్షికోత్సవ కార్యక్రమానికి సేవామితి ఏరియా అధ్యక్షురాలు లక్ష్మీతో కలిసి హాజరై ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎస్వో టూ జీఎం కృష్ణారావు, హెచ్‌వోడీ శ్యాంసుందర్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని వేంపల్లి గ్రామ శివారులోని గోదావరి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా సాగిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. తహసీల్దార్ రాజలింగు ఆధ్వర్యంలో పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్ తరలించి కేసును మైనింగ్ అధికారులకు అప్పగించారు.

ఎంపీడీవోగా సబ్దర్ ఆలీ

భీమిని: మండల ఎంపీడీవోగా సబ్దర్‌ఆలీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సబ్దర్‌ఆలీ ఎంపీవోగా విధులు నిర్వహిస్తుండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. డీపీవో ఫణీందర్‌రావు, ఏ పీఓ భాస్కర్ రావు, జూనియర్ అసిస్టెంట్ లలిత ఉన్నారు.

రేషన్ దుకాణం సీజ్..

దండేపల్లి: మండలంలోని తాళ్లపేటలో షాప్ నం.1 రేషన్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు తహసీల్దార్ హన్మంతరావు తెలిపారు. సదరు డీలరు షాపు సక్రమంగా తెరవడం లేదని, పైగా బియ్యం సరిగా ఇవ్వడం లేదని, ఫిర్యాదులు రావడంతో శుక్రవారం షాపును తనిఖీ చేశామని, దీంతో షాపులోని స్టాక్ రిజిస్టర్‌కు, నిల్వలకు 50 క్వింటాళ్ల 75 కిలోల బియ్యం తేడా వచ్చిందని, దీంతో షాపును సీజ్‌చేసినట్లు పేర్కొన్నారు.

సీనియార్టీ ప్రకారం క్వార్టర్ కేటాయింపు

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని మిగులు క్వార్టర్లను సీనియార్టీ ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి కేటాయించామని హెచ్‌వోడీ శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. 90 క్వార్టర్లు ఖాళీ ఉండగా 80 మంది దరఖాస్తు చేసుకున్నారని, మరో 18 మంది క్వార్టర్లను సీనియార్టీ ప్రకారం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు కొనొద్దు

తాండూర్: రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని బెల్లంపల్లి ఏడీఏ సురేఖ అన్నారు. శుక్రవారం మండలం రేచినీ, కొత్తపల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో జరిగిన సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పంటలు సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ధృవీకరించిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏఈవోలు పుష్పలత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

కత్తెరసాలలో కంటి వెలుగు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కత్తెరసాల గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య పనులు చేయించి మొక్కలకు నీరు పోశారు. వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, సర్పంచ్ తోట మధుకర్, ఉప సర్పంచ్ సంతోష్, ఎంపీడీవో టి.శ్రీనివాస్, ఎంపీవో అజ్మత్‌అలీ పాల్గొన్నారు.

దేశ వ్యాప్త బైక్ యాత్ర

పాతమంచిర్యాల: జనసేన పార్టీ సిద్ధాంతాలలో భాగంగా జన సేన పార్టీకి చెందిన కొండ సిద్ధార్థ్ దేశ వ్యాప్త మోటార్ సైకిల్ యాత్రను జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు యాత్ర చేపట్టినట్లు తెలిపారు.

డంప్‌యార్డు స్థల పర్యవేక్షణ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామ శివారులోని పోచంపాడు శివారులో మంచిర్యాల మున్సిపాలిటీ చెత్త డంప్‌యార్డు కోసం ఎంపిక చేసిన స్థలాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్ శుక్రవారం పర్యవేక్షించారు. 94 సర్వే నంబర్‌లో 10 ఎకరాల స్థలం చెత్త డంప్‌యార్డుకు అనువుగా ఉంటుందని, పరిసర ప్రాంతాలపై డంప్‌యార్డుతో ఎలాంటి ప్రభావం ఉండదని గుర్తించారు. త్వరలోనే చెత్త డంప్‌యార్డు ఏర్పాటుకు అవసరమైన స్థలంపై కలెక్టర్ సంతోష్ ఆదేశాల మేరకు ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ కమిషనర్ రాజు, టీపీఓ సత్యనారాయణ, తహసీల్దార్ రాజలింగు, గిర్దావర్ లావణ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ జన్మదిన సంబురాలు



మంచిర్యాలటౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



మందమర్రిరూరల్: కేక్ తినిపిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి



చెన్నూర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



నెన్నెల: సర్టిఫికెట్లు ఇస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే



భీమినిలో..



సీసీసీ నస్పూర్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. కేకలు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు.

మంచిర్యాలటౌన్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/నెన్నెల/ బెల్లంపల్లి/ వేమనపల్లి/ కాసిపేట/ భీమిని/ దండేపల్లి/ తాండూర్/ భీమారం/నస్పూర్: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేశ్, పట్టణ అధ్యక్షుడు పల్లపు తిరుపతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సరోజ పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ బారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేశ్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మధు కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోట శ్రీనివాస్ రక్తదానం చేశాడు. ఆ పార్టీ ఆంధ్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ శిబిరంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి, వివేక్ రక్తదానం చేశారు.

లక్సెట్టిపేట: ఊత్కూరు చౌరస్తా వద్ద ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కేక్ కట్ చేశారు. పట్టణాధ్యక్షులు శ్రీనివాస్, మండలాధ్యక్షులు చిన్నయ్య ఉన్నారు.

చెన్నూర్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో రక్తదాన శిబిరంచేసి కేక్ కట్ చేశారు. మున్సిపాల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా, మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కోటపల్లి వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్‌రావు, ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ తిరుపతి పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: సింగరేణి గనులపై టీబీజీకేఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు డి.అన్నయ్య, మంద మల్లారెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు వీరభద్రయ్య, బ్రాంచీ నాయకులు పెట్టం కుమారస్వామి పాల్గొన్నారు.

జన్నారం: మండలంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, సర్పంచులు భూమేశ్, గంగాధర్, గోపాల్, ఎంపీటీసీ రియాజొద్దీన్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేశ్‌యాదవ్, డైరెక్టర్లు భరత్‌కుమార్, హరిష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జనార్దన్ ఉన్నారు. న్యూజిలాండ్‌లో పార్టీ నాయకులు కళ్యాణ్‌రామ్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. చింతగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఉన్నారు.

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్‌చైర్మన్ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పట్టణంలోని పాలచెట్టు వద్ద గల ఎంవీటీసీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. ముస్లింలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే ఓదెలు హాజరై కేక్ కట్ చేశారు. పొన్నారంలోని ప్రభుత్వ పాఠశాలలో జెడ్పీటీసీ వేల్పుల రవి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న తోట శ్రీనివాస్ పటేల్



జన్నారం: కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామకృష్ణాపూర్: ఆర్‌కేపీలో కేక్ కట్ చేస్తూ..



ముల్కల్లలో ఈజీఎస్ కూలీల ఆధ్వర్యంలో..



దండేపల్లి: పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



బెల్లంపల్లి: పండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య



లక్సెట్టిపేట : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే



భీమారంలో..

ముస్తాబైన శివాలయాలు



దండేపల్లి: ముస్తాబైన ఆలయం

దండేపల్లి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దండేపల్లి మండలంలోని శివాలయాలను ముస్తాబు చేశారు. ద్వారక గోదావరి తీరంలోని దత్తాత్రేయాలయం, గంగమ్మతల్లి ఆలయాలను, లక్ష్మీకాంతపూర్ గోదావరి ఒడ్డున గల శ్రీమల్లికార్జున స్వామి ఆలయం, మేదరిపేట శ్రీకాశివిశ్వేరాలయం, నర్సాపూర్‌లోని శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయాలను మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబు చేసి భక్తుల దర్శనానికి తగిన ఏర్పాట్లు చేశారు.

చెన్నూర్‌రూరల్: మహాశివరాత్రికి మండలంలోని కత్తెరసాల గ్రామంలోని శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు. భక్తులు ఆలయంలోకి వెళ్లేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేయించారు. శనివారం ఉదయం 10:31 గంటలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగనుందని ఆలయ ఈవో ముక్త రవి తెలిపారు.

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని నోములవాడలో సాంబశివాయం శివరాత్రి పండుగ వేడుకలకు ముస్తాబు చేశారు. ఆలయానికి రంగులు వేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. స్థానిక గోదావరి నది వద్ద భక్తుల పుణ్య స్నానాల కోసం మున్సిపల్ అధికారులు సౌకర్యాలు కల్పించారు.

మైనింగ్ సర్దార్‌లను బాధ్యులు చేయడం దుర్మార్గం

కాసిపేట: భూపాలపల్లి కేటీకే -8 ఇంక్‌లైన్ గని ప్రమాదానికి ప్రకాష్ మైనింగ్ సర్దార్‌ను బాధ్యుడిని చేసి డిస్మిస్ చేయడం దుర్మార్గమైన చర్య అని, దీనిని ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గనులలో ప్రమాదం జరిగినప్పుడల్లా మైనింగ్ సిబ్బందిని బాధ్యులను చేయడం సింగరేణి అధికారులకు అలవాటుగా మారిందన్నారు. అధికారులు నిర్వహించాల్సిన పనులు సైతం మైనింగ్ సిబ్బందిపై మోపుతున్నారని, గనులలో తగినంత మైనింగ్ సిబ్బంది లేక ఉన్న వాళ్లను షాట్‌ఫైర్ కమ్ సర్దార్ రెండు పనులు చేయించడంతో రక్షణ చేయలేక పోతున్నారన్నారు. షాట్‌ఫైర్, సర్దార్ , ఓవర్‌మెన్ మూడు డ్యూటీలు సైతం చేయాల్సి వస్తుండటంతో భారం పడుతుందని మైనింగ్ సర్దార్ లేని చోట మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిలో , గోదావరిఖనిలో నీటి ప్రభావం వల్ల ప్రమాదాలు జరిగి చనిపోయినప్పుడు అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే యాజమాన్యం తగినంత సిబ్బంది ఇవ్వాలని చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.

'మా భూములు మాకు ఇప్పించాలి'



నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు

నస్పూర్: పట్టణంలోని నస్పూర్ శివారులోని 42 సర్వే నంబరులో తమకు చెందిన మా భూములు మాకు ఇప్పించాలని కోరుతూ పలువురు రైతులు టీఎన్‌జీవో కాలనీ వద్ద కుటుంబ సభ్యులతో సహా శుక్రవారం ఆందోళనకు దిగారు. తమ భూములను కొందరు అక్రమించుకుని ఆ స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ భూమి తమదంటూ దీనిపై హైకోర్టులో కేసు ఉందని తెలిపారు. కోర్టులో కేసు ఉండగా ఇక్కడ బోర్లు ఎలా వేస్తారని, నిర్మాణాలు ఎలా చేపడుతారంటూ ప్రశ్నించారు. ఓ రియల్టర్ అండదండలతో తమకు దక్కాల్సిన భూమిని దక్కకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో కొయ్యల కొమురయ్య, మాడుగుల శంకర్, రాజం, సురిమిల్ల రాజం , శ్రీనివాస్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతులకు అన్యాయం

శ్రీరాంపూర్: నస్పూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 42లో పట్టాలున్న దళిత రైతులకు కొందరు దళారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కాదాసి రవీందర్ తెలిపారు. శుక్రవారం ఆయన నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సర్వే నెంబర్‌లో సుమారు 32ఎకరాల భూమి దళిత రైతులకు, టీఎన్జీఓలకు మధ్య వివాదమై హైకోర్టులో కేసు నడుస్తుందన్నారు. ఈ కేసు ఉండగానే కొందరు అక్రమంగా అందులో ప్లాట్లు పెట్టి విక్రయిస్తున్నారు. అందులో 12 బోర్లు వేశారన్నారు. అంతకు ముందు 55ఇళ్లు కూడా కట్టారన్నారు. దీనికి మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు అందిన కూడా వారు పట్టించుకోవడం లేదన్నారు. భూమి గల అర్హులైన దళిత రైతుల కు చెందిన ఈ భూములను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వారికి దక్కకుండా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల ఇంచార్జీ సిరికొండ రమేశ్, నాయకులు గొడిశెల లవ్‌కుమార్, మాడుగుల శ్రావణ్, మధూకర్‌లు పాల్గొన్నారు.

'దళిత ద్రోహి కేసీఆర్‌కు బుద్ధి చెప్పండి'



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏమాజీ

నెన్నెల: రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం ద్వారా దళిత ద్రోహి కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్ల సోమారం గ్రామంలో ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అవినీతి, నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు సంపాదించి దోచుకున్నారని విమర్శించారు. రైతుల కోసం రామగుండంలో ఎరువుల కర్మాగారాన్ని 6,800 కోట్లతో ప్రారంభించిన ఘనత ప్రధాని మోడీదేనన్నారు. మండల అధ్యక్షులు శైలేందర్‌సింగ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కోట రాజలింగు, బీజేపీ నాయకులు నారాయణ, మల్లేష్, గోవర్దన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

భీమిని: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం భీమిని మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కేస్లాపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీని నిర్మిస్తున్న భవనానికి భూమి పూజ చేశారు. రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులతో కేస్లాపూర్ గ్రామానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఇట్యాల నుంచి కేస్లాపూర్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, జగన్నాథ్‌పూర్ నుంచి ఖర్జీభీంపూర్ వరకు, చిన్నగుడిపేట నుంచి వడాల వరకు రోడ్ల మరమ్మతులకు నివేదిక పంపించినట్లు తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన ముందుండి కాపాడుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిని ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, జెడ్పీటీసీ గంగక్క,పీఏసీఎస్ చైర్మన్ నారాయణ, దహెగాం జెడ్పీటీసీ రామారావు, సర్పంచ్‌లు భూమన్న, సురేష్, కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు పోతురాజుల లక్ష్మణ్, సుదర్శన్‌గౌడ్, సంతోష్‌గౌడ్, సురేష్, రమేష్, కృష్ణమూర్తి , రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనప్ప

ఎమ్మెల్యే చిన్నయ్య దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై ఎమ్మెల్యే చిన్నయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మునిమంద రమేష్, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు ఏమాజీ ఉన్నారు.

చిన్నయ్యపై వన్‌టౌన్‌లో ఫిర్యాదు

బెల్లంపల్లి వన్‌టౌన్‌లో బీజేపీ నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొయ్యల ఏమాజీ వన్‌టౌన్ ఎస్సై సంతోష్‌కు ఫిర్యాదు పత్రాన్నీ అందజేశారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయం ప్రారంభం

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం భవనాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పక్కా భవనం ఉండాలన్నారు. నియోజక వర్గంలోని భవన నిర్మాణ కార్మికులకు తాను అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండాల లచ్చన్న, పట్టణ అధ్యక్షులు పడాల రామన్న, పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్త వార్తలు

అంగన్‌వాడీ, ఆశలకు సన్మానం



జనగామలో సన్మానం చేస్తున్న సర్పంచ్

కోటపల్లి: కంటి వెలుగును విజయవంతం చేసినందుకు సీఎం పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని జనగామ గ్రామంలో సర్పంచ్ గట్టు లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు గరీబ్‌ఖాన్, ఉప సర్పంచ్ తలండి శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు అక్రమణపై చర్యలు తీసుకోండి

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని కాలేజీరోడ్డులోని 40 ఫీట్ల రోడ్డును ఓ ఇంటి యజమాని మూడు ఫీట్ల మేర ఆక్రమించి 37 ఫీట్ల రోడ్డుగా మార్చాడని స్థానిక కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నడిరోడ్డును తవ్వి, డ్రెయినేజీ కాలువను మరోవైపు తరలిస్తున్నారని, రోడ్డుపైన బోరు వేస్తున్నారని, సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలను తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా చండీహోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో చండీహోమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి చండీహోమం చేపట్టారు. శతచండిహోమం పట్టణంలో పూర్తి చేసి ఐదేళ్లు అవుతున్న నేపథ్యంలో ప్రత్యేక హోమం నిర్వహించినట్లు పూజారులు తెలిపారు. భక్తులు పెద్దమొత్తంగా హోమంలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, చెట్ల రమేష్ ఉన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

చెన్నూర్: చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, వ్యాపారులు ఇంటి, నీటి, ట్రేడ్ లైసెన్స్‌ల పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటునందించాలని మున్సిపాల్ కమిషనర్ గంగాధర్ అన్నారు. మున్సిపాలిటీలో శుక్రవారం పన్నుల వసూలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో వసూళ్ల కోసం మున్సిపాలిటీలో 5 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పన్నుల చెల్లింపు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌ను ఫోన్ నంబర్ 9121151762లో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు..

ఘనంగా సత్యాన్వేషణ దినం

కాసిపేట: మండలంలోని మల్కెపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సత్య అన్వేషణ దినం ఘనంగా నిర్వహించారు. భూమి సూర్యుడి చుట్టు తిరుగుతుందన్న కోకర్నిక సిద్ధాంతానికి మద్దతు ఇచ్చినందుకు మతవాదులు సజీవ దహనం చేసిన గియార్డినో, బ్రూనో చిత్రపటానికి వేదిక నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ సైన్స్ వల్లనే మానవ ప్రగతి సాధ్యమైందని విద్యార్థులు చిన్నప్పటి నుంచి శాస్త్ర విజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు. బ్రూనో జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ఉపాధ్యాయులు చిన్నమ్మ, లక్ష్మయ్య,రజిత హరిష్, శ్రీనివాస్, భీమయ్య ఉన్నారు.

ఆలయ ఏర్పాట్లు పరిశీలన

చెన్నూర్‌రూరల్: మండలంలోని కత్తెరసాలలో మల్లికార్జునస్వామి ఆలయ ఏర్పాట్లను తహసీల్దార్ శ్రీనివాస్ దేష్‌పాండే, సీఐ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. వైస్ ఎంపీపీ బాపురెడ్డి ఉన్నారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను రాష్ట్ర పరిశీలకులు హన్మాండ్లు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. జనార్దన్, విద్యాసాగర్ ఉన్నారు.